క్లుప్తంగా

మాయల మరాఠీ చంద్రబాబును నమ్మొద్దు



కె.వెంకటాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్

కోటవురట్ల: పొరపాటున మాయల మరాఠీ చంద్రబాబు మాటలు నమ్మితే నట్టేట నిలబెడతారని జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ అన్నారు. ఆచరణ సాధ్యం కాని బూటకపు మేనిఫెస్టోతో చంద్రబాబు, పవన్ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కె.వెంకటాపురంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. సీఎం జగనన్నతోనే ప్రతి ఇంటా సంక్షేమం సాధ్యపడుతుందన్నారు. సాధ్యమయ్యే మేనిఫెస్టోను మాత్రమే జగనన్న ప్రవేశపెట్టారన్నారు. మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకుంటేనే ఈ సంక్షేమం అందుతుందన్నారు. అవ్వాతాతలకు ఇంటికే పింఛను డబ్బులు అందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొల్లు చిట్టిబాబు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో జాగ్రత్తలు పాటించాలి



సచివాలయ ఉద్యోగులతో ఎంపీడీవో రాంబాబు

నాతవరం : మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు పింఛన్లు అందించే బాధ్యత సచివాలయ ఉద్యోగులదేనని ఎంపీడీవో జాగరపు రాంబాబు అన్నారు. ఆయన బుధవారం వల్సంపేట మర్రిపాలెం యం.అన్నవరం మాధవనగరం సచివాలయాలను ఆకస్మాకంగా తనిఖీ చేశారు. అక్కడ సచివాలయ ఉద్యోగులకు పింఛన్ల పంపిణీపై సూచనలు చేశారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారమే పింఛన్లు పంపిణీ జరుగుతుందన్నారు. దివ్యాంగులు, మంచంపై నుంచి లేవలేని వారికి ఇంటి వద్దకే సచివాలయాలు ఉద్యోగులు వెళ్లి పింఛన్లు ఇస్తున్నారన్నారు. బ్యాంకు ఖాతాలు లేని వారికి ఖాతాలు తేడా పడిన వారికి కూడా నేరుగా ఇంటికే పింఛన్లు ఇస్తున్నారన్నారు.

శెట్టిపాలెంలో కళావతి ప్రచారం



శెట్టిపాలెంలో ఫ్యాన్ గుర్తు ఉన్న పత్రాలను పంపిణీ చేస్తున్న కళావతి

మాకవరపాలెం : వైఎస్సార్‌సీపీ గెలుపును కోరుతూ శెట్టిపాలెంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సతీమణి కళావతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గొర్లి వరలక్ష్మి, మాజీ సర్పంచ్ వర్రి పాత్రుడుతో కలసి బుధవారం రాత్రి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ గుర్తుతో కూడిన పత్రాలను ఓటర్లకు పంపిణీ చేస్తూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి ఉమాశంకర్‌గణేష్‌తోపాటు అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్ రమణ, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు నాయుడు, సాంస్కృతిక విభాగం మండల అధ్యక్షుడు జె.కె.రాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మాకవరపాలెం: వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుందరరావు, ఎంఈవో మూర్తి సూచించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో బుధవారం నుంచి గౌతమి లలితకళా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా విద్యార్థులు ఇక్కడ నేర్పే స్పోకెన్ ఇంగ్లిష్, యోగా, నృత్యం, చదరంగం, కరాటేలో శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రంగరాజు, శేషగిరిరావు, ఏపీటీఎఫ్ అధ్యక్షుడు ఎస్.శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేటలో మార్మోగిన జగన్నినాదం

- ఉరకలెత్తిన ఉత్సాహం, ఉప్పొంగిన జనప్రవాహం
- సీఎం సభకు వేలాదిగా తరలివచ్చిన జనం
- వైఎస్సార్‌సీపీలో జోష్



సీఎం కాన్వాయ్‌పై పూలవర్షం కురిపిస్తున్న అభిమానులు



సీఎం సభలో జనవాహిని, (ఇన్‌సెట్) ప్రసంగిస్తున్న సీఎం, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థి బూడి

నక్కపల్లి/ పాయకరావుపేట : ఉత్సాహం ఉరకలెత్తింది. జనప్రవాహం ఉప్పొంగింది. జగన్నినాదం మార్మోగింది. వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి బుధవారం పాయకరావుపేటలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో జోష్ నింపింది. ఈ సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, అవ్వాతాతలు తరలివచ్చారు. మండు టెండను సైతం లెక్క చేయకుండా పాయకరావుపేట పట్టణంలో మెయిన్‌రోడ్డుపై జగనన్న రాకకోసం వారంతా గంటల తరబడి ఎదురు చూశారు. బొబ్బిలిలో బహిరంగసభ ముగించుకుని జగన్‌మోహన్‌రెడ్డి పాయకరావుపేటలో మంగవరం రోడ్డు కూడలి వద్ద ఏర్పాటు చేసిన బస్సు వేదిక వద్దకు చేరుకునే సరికి రెండు గంటలు ఆలస్యమయింది. హెలికాప్టర్‌లో పాయకరావుపేట చేరుకున్న జగనన్న అక్కడ నుంచి వేదిక వద్దకు కారులో వచ్చారు. కిలోమీటరు దూరం మేర రోడ్డుకు ఇరువైపులా అభిమానులు సీఎం జగనన్నను చూసేందుకు బారులు తీరారు. ఆయన కాన్వాయ్‌పై పూలవర్షం కురిపించారు. కాన్వాయ్ వెంట బహిరంగ సభ వరకు పరుగులు తీశారు. రెండున్నరకి జగనన్న ప్రసంగం ప్రారంభమయింది. బస్సుపైకి ఎక్కి సభకు వచ్చిన అభిమానులకు అభివాదం చేస్తున్న సమయంలో వేలాదిగా వచ్చిన అభిమానుల్లో ఒక్కసారిగా ఉత్సాహం ఉరకలెత్తింది. జగనన్న తన ప్రసంగం ప్రారంభించి ఎన్నికల ముందు చెప్పిన విధంగా నవరత్నాలను అన్నీ అమలు చేస్తామని, మరో ఐదేళ్లు ఇవే పథకాలు కొనసాగిస్తామన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో చదివి వినిపిస్తూ ఇవన్నీ చేశాడో లేదో మీరే సమాధానం చెప్పాలని కోరడంతో జనం బదులిస్తూ చంద్రబాబు హామీలు నెరవేర్చలేదు, అన్నీ మోసమే.. చంద్రబాబును నమ్మేది లేదు.. అంటూ నినాదాలు చేశారు. మే 13న జరిగే పోలింగ్‌నాడు రెండు బటన్‌లు ఫ్యాన్ గుర్తుపై నొక్కి అఖండ మెజార్టీతో గెలిపించాలని సీఎం కోరారు. ఎండలో వచ్చిన అభిమానులకు పార్టీ శ్రేణులు మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లను సరఫరా చేశారు. జగనన్న రాక ముందు డీజే సౌండ్ సిస్టంలో వినిపించిన పార్టీ ప్రచార గీతాలకు యువతీ యువకులతోపాటు, అవ్వాతాతలు మహిళలు కూడా స్టెప్పులు వేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కంబాలజోగులు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి సత్యవతి, గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, జిల్లావ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంఎస్ఎంఈ చైర్మన్ డీవీ సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ పార్వతీ తాతారావు, వైస్ ఎంపీపీ మాధవి, జిల్లా పబ్లిక్ వింగ్ అధ్యక్షుడు సాయి బాబా, నాయకులు దనిశెట్టి బాబూరావు,పట్టణ శాఖ అధ్యక్షుడు బాబి, ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షుడు గోవిందు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దత్తుడు సీతబాబు, వైస్ ఎంపీపీలు బుజ్జి, జగతా శ్రీను, నర్సింహమూర్తి, కంబాల సందీప్, నానాజీ , ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్,మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీను ఉన్నారు.



మళ్లీ నువ్వే సీఎం జగనన్నా...మహిళల కేరింతలు



సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎంఎస్ఎంఈ చైర్మన్ సూర్యనారాయణరాజు

టీడీపీది మోసపూరితమైన మేనిఫెస్టో



విజయీభవ : ఎమ్మెల్యే గణేష్ చేతికి రుద్రాక్ష కడుతున్న మహిళ



నీ భవిష్యత్తు బంగారం : బాలుడిని ముద్దాడుతున్న ఎమ్మెల్యే గణేష్

- ఎమ్మెల్యే గణేష్
- మున్సిపాలిటీలో విస్తృత ప్రచారం

నర్సీపట్నం : ఎన్నికల ప్రచారంలో వార్డులు, గ్రామాలకు వెళుతున్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు మంచి స్పందన లభిస్తోంది. ఎక్కడ చూసినా ఆయనకు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారు. మున్సిపాలిటీ 12వ వార్డు పెదబొడ్డేపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడుతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా వార్డు ప్రజలు ఎమ్మెల్యేతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగస్వాములయ్యారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించి ఓటు వేయమని అభ్యర్థించారు. టీడీపీ మేనిఫెస్టో మోసపూరితమైందన్నారు. 2014లో 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కూటమి మేనిఫెస్టో కొత్తసీసాలో పాత సారాలా ఉందని ఎద్దేవా చేశారు. సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రెండు పేజీల మేనిఫెస్టోని ఐదేళ్ల కాలంలో నూటికి నూరు శాతం అమలు చేశారన్నారు. జగనన్న అంటే ప్రజలకు నమ్మకం ఎందుకంటే చెప్పింది చేస్తారనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉందన్నారు. ఎన్నికల్లో పబ్బం గడుపుకొనేందుకు చంద్రబాబు అమలు కాని హామీలు ఎన్ని ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పొరపాటున టీడీపీకి ఓటేస్తే అయ్యన్నపాత్రుడు, కొడుకు విజయ్ నియోజవర్గాన్ని సర్వనాశనం చేస్తారన్నారు. మరోసారి అయ్యన్నపాత్రుడుకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంపీగా బూడిముత్యాలనాయుడును, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని గణేష్ కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పార్టీ టౌన్ అధ్యక్షులు ఏకా శివ, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, స్టేట్ డైరెక్టర్లు షేక్ ఉన్నీషాబేగం, కర్రి శ్రీనువాసరావు, పార్టీ నాయకులు కర్రి రామ్‌గోపాల్, మీసాల సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న సాయిరామ్ శంకర్



గాదంపాలెంలో ప్రచారం చేస్తున్న సాయిరామ్ శంకర్

గొలుగొండ: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలిపి, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ సీఎంగా చేసుకోవాలని సినీ నటుడు, నర్సీపట్నం ఎమ్మెల్యే సోదరుడు సాయిరామ్ శంకర్ తెలిపారు. ఆయన బుధవారం రాత్రి మండలంలో విప్పలపాలెం, గాదంపాలెం, తాళ్లచీడికాడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నారని, అటువంటి గొప్ప వ్యక్తిని మళ్లీ ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలన్నారు. గాదంపాలేనికి చెందిన దళిత నేత, అంబేడ్కర్ ఇండియా మిషన్ మండల అధ్యక్షుడు చిట్ల అప్పారావు సాయిరామ్ శంకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. జెడ్పీటీసీ గిరిబాబు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సత్యనారాయణ, వైస్ ఎంపీపీ బాబ్జి, సర్పంచ్ నల్లబెల్లి శ్రీను, సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షులు పాణీ శాంతారామ్ పాల్గొన్నారు.

కదిలిన జగనన్న సైన్యం



బైకు ర్యాలీతో సీఎం సభకు తరలివెళ్లిన నాయకులు



మండుటెండలో నీ వెంటే జగన్ అంటున్న వృద్ధురాలు నాగయ్యమ్మ



సీఎంను చూసేందుకు అడ్డురోడ్డు నుంచి వెళుతున్న కుటుంబం



పాయకరావుపేట తరలిన మండల నేతలు



చిక్కాల రామారావు ఆధ్వర్యంలో సీఎం సభకు భారీగా తరలిన జనం



జగన్ ఫేస్‌మాస్కులు ధరించి పేటకు తరలిన యువత



దేవవరం నుంచి సభకు బయలుదేరిన కార్యకర్తలు

కోటవురట్ల: పాయకరావుపేటలో బుధవారం జరిగిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కె.వెంకటాపురం నుంచి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, పాములవాక నుంచి మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, కైలాసపట్నం నుంచి మాజీ సర్పంచ్ సిద్దాబత్తుల నాగేశ్వరరావు, రాజుపేట నుంచి జిల్లా కార్యదర్శి యల్లపు కుమారరాజా ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆర్.ఎస్.రామచంద్రరాజు, పార్టీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, ఆర్.ఎస్. సత్యనారాయణరాజు, ఆర్.ఎస్. నారాయణమూర్తి రాజు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వెంకటలక్ష్మి పాయకరావుపేటకు వెళ్లారు.

ఎస్.రాయవరం : పాయకరావుపేటలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార బహిరంగ సభకు మండలం నుంచి మండు టెండలో అభిమానులు తరలివెళ్లారు. పలువురు యువకులు జగన్ ఫేస్ మాస్క్ ధరించి, బైకులపై ర్యాలీగా వెళ్లారు. సీఎం సభకు వెళ్లిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జిల్లా కమిటీ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, పోలిశెట్టి సతీష్, సీతారామరాజు, శ్రీపతిరాజు, వెలగా శ్రీను, మణిరాజు, కొమ్ము జగదీష్, యల్లపు నాగు, కొవ్వూరు చిన సత్యనారాయణరాజు, కోరా జగదీష్ , మధువర్మ , సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ, కొప్పిశెట్టి సత్యం, శానాపతి శ్రీరాములు,లోవరాజు, గాడి అప్పలనరసింహ, హేమలత, చోడిపల్లి గోవిందు అనూరాధ, దూళి శ్రీనుబాబు, కోశెట్టి వెంకటరమణ, వియ్యపు వరహాలు చొప్పారాజు, పోచిన నరేష్, బొండా దివాణం, వైబోయిన సత్యనారాయణ, మత్స్యకార సంఘ జిల్లా అధ్యక్షుడు మాతా గురునాథరావు ఉన్నారు.

నక్కపల్లి: మండలంలో అన్ని గ్రామాలనుంచి కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహమూర్తి ఆధ్వర్యంలో వేలాది మంది బుధవారం పాయకరావుపేటలో జరిగిన సీఎం సభకు తరలివెళ్లారు. ఎంపీపీ రత్నం, జెడ్పీటీసీ కాసులమ్మ, వైస్ ఎంపీపీలు నానాజీ, ఈశ్వరరావు సీఎం సభకు వెళ్లారు.

పాయకరావుపేట : సీఎం సభకు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో 23 గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. అభిమానులు ఆటోలు, బైక్‌ల పైన భారీగా తరలివెళ్లారు. ఆటోలకు, బైక్‌లకు పార్టీ జెండాలు కట్టుకుని జై జగన్ అంటూ నినదిస్తూ 23 గ్రామాల నుంచి బయలుదేరి సభకు వెళ్లారు.

మళ్లీ జగన్ బాబే కావాలి

సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభకు హాజరైన పలువురు తమ అభిప్రాయాలను సాక్షితో పంచుకున్నారు.

పింఛన్ ఇచ్చి ఆదుకున్నాడు..



పింఛను వస్తోంది. మనకి ఏ పథకం వస్తాది అంటే అదే ఇస్తన్నారు. అంత కంటే ఏం కావాలి. మళ్లీ ఆ బాబుకే ఓట్లేత్తాం. మళ్లీ సీఎంను చేసుకుంటాం. నిజంగా ఆ బాబును సూత్తే ఏదో రక్తసంబంధం ఉన్నట్లు అని పిస్తాది.

–సత్యవతి, సత్యవరం, పాయకరావుపేట

జగనన్న 'ఫ్యాన్'ను..



నేను జగనన్న వల్ల ఒక్క లబ్ధి కూడా పొందలేదు. అయినా నేను జగనన్న 'ఫ్యాన్'ను. ఉచిత పథకాలిస్తే శ్రీలంక అవుతుందని చెప్పిన చంద్రబాబు.. తాను అధికారంలోకి వస్తే జగనన్న ఇచ్చే పథకాలన్నీ ఇస్తాను అని ఎలా చెప్తున్నాడు. అంటే జగన్ చేస్తే తప్పు.. అదే పని తాను చేస్తే ఒప్పా. ఇదెక్కడి న్యాయం. చంద్రబాబుపై ప్రజల్లో నమ్మకం లేదు. మాలాంటి పేదలు, దళిత వర్గాలకు జగన్ అంటే నమ్మకం. ఎందుకంటే గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని ఆపకుండా ఐదేళ్ల పాటు అమలు చేశారు. మళ్లీ గెలిపిస్తే చేస్తారనే నమ్మకం ప్రజల్లో కలిగింది. –హిమబిందు, పాయకరావుపేట

ఘనంగా మేడే వేడుక



మేడే జెండాను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు రాజు, ముఠా కార్మికులు



ఫీల్డ్ ఎడ్యుకేటర్లకు దుస్తులు అందజేస్తున్న దృశ్యం



విద్యుత్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణారావు

నర్సీపట్నం : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని, వివిధ కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణాబజార్‌లో ముఠా కార్మికులతో కలిసి సీఐటీయు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు జెండాను ఆవిష్కరించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. విద్యుత్ ఆపరేషన్ డివిజన్ కార్యాలయం వద్ద మేడే వేడుకలను నిర్వహించారు. ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.డి.వి.రామకృష్ణారావు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వేపాడ సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు భాస్కరరావు, రవి కుమార్, నర్సీపట్నం బ్రాంచి సెక్రటరీ మర్రా సత్తిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడేను పురస్కరించుకుని ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ఎయిడ్స్ నియంత్రణ, నివారణ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న ఫీల్డ్ ఎడ్యుకేటర్‌కు మెమెంటో, దుస్తులు ఇచ్చి సన్మానించారు. ఏఎస్పీ కామేశ్వరరావు, సమిధ ప్రాజెక్టు డైరెక్టర్ వీటిని అందజేశారు.

న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో..

మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. మత్స్యకారుల భాగస్వామ్యంతో ఈ వేడుకలను నిర్వహించారు. పారా లీగల్ వలంటీర్ కె.శివనారాయణరాజు మేడే జెండాను ఆవిష్కరించారు. న్యాయస్థానాల ద్వారా కార్మికుల హక్కులను సాధించుకోవచ్చన్నారు. పేదలకు న్యాయసేవలను చేరువ చేసేందుకు మండల న్యాయసేవాధికార సంస్థను అందుబాటులోకి తీసుకువచ్చారని, ఈ సంస్థ ద్వారా ఉచితంగా న్యాయసేవలు పొందవచ్చన్నారు.

కోటవురట్ల: మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి మేడే వేడుక జరిపారు. సీఐటీయూ మండల కార్యదర్శి జి.డేవిడ్ రాజ్ మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా హక్కులపై పోరాడాల్సి ఉంటుందన్నారు. పెత్తందార్ల ఆగడాలను కార్మికులు ఎదిరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నమ్మి, ఆశ కార్యకర్త మరియ, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

ఆటోయూనియన్ ఆధ్వర్యంలో...

మాకవరపాలెం: మే సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండు వద్ద మణికంఠ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం జెండాను ఎగురవేసి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కె.నారాయణరావు, కార్యదర్శి రమణబాబు, ఉపాధ్యక్షుడు జి.యేసు, సభ్యులు పాల్గొన్నారు. అలాగే రిక్షా, పారిశుధ్య కార్మికులు మేడే వేడుకలు నిర్వహించారు.



మేడే వేడుకల్లో పారా లీగల్ వలంటీర్ శివనారాయణరాజు, సిబ్బంది



కోటవురట్లలో జెండాను ఆవిష్కరించిన కార్మికులు

FORMAT C-1

(For candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr)

Name and address of the Candidate : PETLA UMA SANKARA GANESH, S/o. LATE SIMHACHALAM, D.NO.1-14, KANAKAMAHALAXMI VEEDHI, PEDABODDEPALLI, NARSIPATNAM, ANAKAPALLI DISTRICT. PINCODE - 531116.

Name of the Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY

Name of the Election: GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH 2024

Name of the Constituency : 34 - NARSIPATNAM ASSEMBLY CONSTITUENCY

I, **PETLA UMA SANKARA GANESH,** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence (s)
1.	ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT CUM JFCM COURT, NARSIPATNAM	CC NO. 313/2019 AND 26.06.2019	TRAIL	341, 283, R/W, 34 IPC ALLEGED TO HAVE COMMITTED OFFENCE OF OBSTRUCTING PUBLIC WAY AND THERE BY CAUSED RESTRAINMENT WITH COMMON INTENTION
2.	ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT CUM JFCM COURT, NARSIPATNAM	CC NO. 488/2019 AND 05.09.2019	TRAIL	283,188 R/W, 34 IPC ALLEGED TO HAVE COMMITTED OFFENCE OF OBSTRUCTING PUBLIC WAY AND WHILE PROMOLAGATION OF ORDERS BY A PUBLIC SERVANT WITH COMMON INTENTION

(B) Details about cases of conviction from criminal offences -

SL. No.	Name of Courts & date(s) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment imposed
1.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

PETLA UMA SANKARA GANESH